క్లుప్తంగా

నిజాయితీకి మారుపేరు దామోదరం

నంద్యాల(అర్బన్): నీతి, నిజాయితీకి మారుపేరు మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతలమోహన్‌రావు కొనియాడారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం దామోదరం సంజీవయ్య వర్ధంతిని పురస్కరించుకొని నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఊకొట్టు వాసు, చింతలయ్య, పుల్లయ్య, రియాజ్‌బాషా, బాలరాజు, అహమ్మద్‌బాషా పాల్గొన్నారు.

ఎన్‌డీఏను ఓడించాలి

నంద్యాల(న్యూటౌన్): బీజేపీతో జత కట్టిన పార్టీలను ఓడించి ఇండియా కూటమిని గెలిపించి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యం, హక్కులను కాపాడుకోవాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ నాయకుల మాటల్లోనే నీతివంతం ఉంటుందని, చేతల్లో మాత్రం ఉండదని ఎద్దేవా చేశారు. ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయకుండా నిరుద్యోగులను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. కార్పొరేటర్లకు దేశ సంపదను దోచిపెట్టి సామాన్యులపై ధరల భారం మోపిందన్నారు. సీపీఐ సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, సోమన్న, శ్రీనివాసులు, ప్రసాద్ పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తనీయొద్దు



మాట్లాడుతున్న ఎంపీడీఓ రామచంద్ర

రుద్రవరం: ఎండలు తీవ్రంగా ఉన్నాయని మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ రామచంద్ర సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ బాలస్వామి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్షాలు కురిసి భూగర్భ జలాలు పెరిగే వరకు గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు అభివృద్ధి నివేదికలు చదివి వినిపించారు.

సొంత నియోజకవర్గాల్లో ఓటు వేసే అవకాశం కల్పించాలి

నంద్యాల(న్యూటౌన్): శిక్షణ కేంద్రాల్లో ఓటు వేయడానికి అవకాశం లేని ఉపాధ్యాయ, ఉద్యోగులకు సొంత నియోజకవర్గాల్లో ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశం కల్పించాలని ఫ్యాప్టో నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం డీఆర్‌ఓ పద్మజకు వినతి పత్రం అందజేశారు. ఫ్యాప్టో జిల్లా జనరల్ సెక్రటరీ సుబ్బన్న, యూటీఎఫ్ నాయకుడు వెంకటేశ్వరరెడ్డి, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య, రాష్ట్ర కార్యదర్శి నగరి శ్రీనివాసులు మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు ఓటు వేసుకొనే అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. అయితే కొందరు శిక్షణ కేంద్రాలకు రాకపోవడంతో ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశం లేకుండా పోయిందన్నారు. అలాంటి వారికి 10వ తేదీ వరకు ఓటు వినియోగించుకొనే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. లక్ష్మణ్‌నాయక్, మౌలాలి, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారంలో ఫీల్డ్ అసిస్టెంట్



టీడీపీ ప్రచారంలో పాల్గొన్న గఫార్ షాఖాద్రీ

ఆళ్లగడ్డ : ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొన రాదని ఎన్నికల కమిషన్ స్పష్టంగా ఆదేశించినప్పటికీ కొందరు తమ తీరును మార్చుకోవడం లేదు. మండలంలోని చింత కొమ్మదిన్నె గ్రామానికి చెందిన దూదేకుల గఫార్ షాఖాద్రీ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే టీడీపీ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొంటుండటంతో ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మహానందీశ్వరుడి సన్నిధిలో..



మహానందీశ్వరుని దర్శనార్థం వచ్చిన ఎన్నికల పరిశీలకుడు దినేష్ కుమార్

మహానంది: మహానందీశ్వరుని సన్నిధిలో నంద్యాల జిల్లా ఎన్నికల అబ్జర్వర్ దినేష్ కుమార్ మంగళవారం రాత్రి పూజలు నిర్వహించారు. ఆయన శ్రీకామేశ్వరీ దేవి, శ్రీమహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. పూజల అనంతరం స్థానిక అలంకార మండపంలో వేద పండితులు వారికి స్వామి అమ్మవార్ల ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు.

మేమిస్తే శ్రీలంక..నువ్విస్తే సింగపూర్ అవుతుందా?



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి



భారీ గజమాలతో ప్రచారానికి హాజరైన 24వ వార్డు ప్రజలు

బొమ్మలసత్రం: రాష్ట్రంలోని పేదలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తుంటే రాష్ట్రం శ్రీలంకగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేసిన చంద్రబాబు నాయుడు.. అవే పథకాలను కాపీ కొట్టి తాను ఇస్తే రాష్ట్రం సింగపూర్ అవుతుందా అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ప్రశ్నించారు. పట్టణంలోని 24వ వార్డులో కౌన్సిలర్ షేక్ షహనాజ్, వార్డు ఇన్‌చార్జ్ రహంతుల్లా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీకి వచ్చిన ఆయనకు స్థానికులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌ను దృష్టిలో ఉంచుకుని సీఎం వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో ముందుచూపుతో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారు. అప్పుడూ లబోదిబోమంటూ రాష్ట్రం శ్రీలంకగా మారుతుందని మొసలి కన్నీరు పెట్టిన చంద్రబాబునాయుడు నేడు తన మేనిఫెస్టోలో మన హామీలకు తోడు కాంగ్రెస్ హామీలను కూడా కాపీ చేసి తాను వాటిని అమలు చేసి సింగపూర్‌లా మారుస్తానని చెప్పడం దిగజారుడుతనమని మండిపడ్డారు. సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే తిరికి వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాలని అభ్యర్థించారు. ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, నాయకులు అడ్వకేట్ శ్రీనివాసులు, మునయ్య, కబీర్, కలాం, సుభాన్, అబ్దుల్లా సలామ్, నబి రసూల్, గౌస్ అజామ్, పఠాన్, ఇస్మాయిల్‌ఖాన్, ఫారుక్, అబ్దుల్, నూర్‌బాషా, అన్వర్, యేసు, రఫి పాల్గొన్నారు.

గోస్పాడు: సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జిల్లెల్ల గ్రామంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డితో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలు అభ్యర్థించారు. పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ ఓబులమ్మ, నాయకులు శేఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



స్వాగతం పలుకుతున్న జిల్లెల్ల వాసులు



ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

టీడీపీ అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు

- ఫ్యాన్ నీడలో ప్రజలు చల్లన
- రోడ్‌షోలో ఎంపీ పోచా, ఎమ్మెల్యే గంగుల నాని





హరివరంలో మాట్లాడుతున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆర్.పాంపల్లెలో రోడ్‌షోకు హాజరైన ప్రజలు

ఉయ్యాలవాడ : సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు ముఖ్యంగా టీడీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్ర రెడ్డి కోరారు. ఫ్యాన్ నీడన ప్రజలు చల్లగా ఉన్నారని, దాన్ని ఓర్వలేక దుష్ప్రచారానికి తెరదీశారన్నారు. మంగళవారం మండలంలోని ఆర్.పాంపల్లె, కొండుపల్లె, ఇంజేడు, సుద్దమల్ల, రూపనగుడి, పడిగెపాడు, నర్సిపల్లె, హరివరం, ఉయ్యాలవాడ గ్రామాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, నంద్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దేశం సులోచన, భూమా కిశోర్‌రెడ్డి, పోచా రాధాకృష్ణారెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, కర్రాగిరిజా రెడ్డితో కలిసి రోడ్‌షో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇచ్చి పరిపాలన చేస్తున్నారన్నారు. ఆ పాలనను కొనసాగించుకుందామని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని అభ్యర్థించారు. సింగిల్‌విండో అధ్యక్షులు పోచా వెంకటరెడ్డి, పల్లె మహేశ్వరరెడ్డి, బుడ్డా విష్ణువర్ధన్‌రెడ్డి, కసాని రవీంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గజ్జెల కృష్ణారెడ్డి, గగ్గెర వెంకటేశ్వర్లు, కపురం శివమ్మ, పెద్ద పేరయ్య, దేశం సోమశేఖర్‌రెడ్డి, లక్ష్మీదేవి, హసానమ్మ, పల్లె గురుప్రసాద్‌రెడ్డి, రామమద్దిలేటిరెడ్డి, ఓబులేసు, నడిపెన్న, ఉప సర్పంచ్‌లు ఎర్రి శ్రీనివాసులురెడ్డి, కందుల వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సచివాలయ కన్వీనర్ లాలమ్మగారి హుసేనయ్య, కపురం శ్రీనివాసరెడ్డి, దేశం మన్మోహన్‌రెడ్డి, చంద్రహాస్‌రెడ్డి, మధుబాబు, కసాని ప్రతాప్‌రెడ్డి, నరసింహారెడ్డి, అంబటి తులసిరెడ్డి, కామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కర్రెపు చలపతిరెడ్డి, వెంకట శివారెడ్డి, ముసాని శివానందరెడ్డి, ఎర్రి వెంకటస్వామిరెడ్డి, తరిగోపుల రఘునాథరెడ్డి, పల్లె సుబ్బారెడ్డి, కొట్టాల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎంపీ పోచా, ఎమ్మెల్యే గంగులను గజమాలతో సత్కరిస్తున్న నర్సిపల్లె నాయకులు



40 వ వార్డులో ప్రచారం చేస్తున్న నాగినిరెడ్డి

బొమ్మలసత్రం: నవరత్నాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండో సారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని శిల్పా నాగిని రవిసింగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 40వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, 32వ వార్డులో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సరస్వతి, మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి, పతంగి హరి, గోవిందరావు, నాగరాజు, చాంద్‌బై, ఖాసీమ్, దస్తగిరి, అశోక్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి, సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, పోలూరు మహేశ్వరరెడ్డి , దాల్‌మిల్ అమీర్, అనంత లక్ష్మి, భాస్కర్‌రెడ్డి, బాబు పాల్గొన్నారు.



చాబోలులో ప్రచారం చేస్తున్న శిల్పారెడ్డి

నంద్యాల(అర్బన్): ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీగా పోచాబ్రహ్మానందరెడ్డి విజయం తథ్యమని శిల్పారెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకులు ఓటమి భయంతోనే సంక్షేమం, అభివృద్ధిపై దుష్ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని కోరారు. మంగళవారం ఆమె చాబోలు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ మౌనిక, ఎంపీటీసీ దావీద్, ఉప సర్పంచ్ హుసేన్‌బాషా, నాయకులు మదార్‌సా, రాజగోపాల్‌రెడ్డి, నాగనందిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, అహమ్మద్‌హుసేన్, యోహాన్, శివశంకర్‌రెడ్డి, ఆయూబ్, ఫారూక్, విశ్వనాథరెడ్డి, మధుగోపాల్ రెడ్డి, అక్రమ్, ఇబ్రహీం, శివనారాయణ, ఉమామహేష్, శీను పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన 5వ వార్డు టీడీపీ నాయకులు



పార్టీలో చేరిన చాంద్‌బుడా టీడీపీ నాయకులు



పార్టీలో చేరిన 31వ వార్డు టీడీపీ నాయకులు

బొమ్మలసత్రం: పట్టణంలోని 5వ వార్డు టీడీపీ నాయకులు మహబూబ్, మన్సూర్, సల్మన్, జబిజుబేర్, ఖలీల్, లతీఫ్, జైలాన్, అబ్బాస్, ఆరిఫ్, ఇర్ఫాన్, అబిద్, సదక్, సలీమ్, నయూమ్, బాబు, మహమ్మద్, హుసేన్, సఓహెల్, ఫిరోజ్, ఇమ్రాన్‌తో పాటు 50 కుటుంబాలు కౌన్సిలర్ ఆరీఫ్ నాయక్, హసీబ్ ఆధ్వర్యంలో శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే.. చాంద్‌బుడా టీడీపీ నాయకులు ముర్తుజా, మునీర్, ఇమ్రాన్‌బాషా, నూర్‌లతో పాటు 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ నాయకుడు యూనుస్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. 31వ వార్డు టీడీపీ నాయకులు రహమాన్, కరిముల్లా, షుకూర్, ఖాజా, ఇబ్రహీం, మహమ్మద్, యూసుఫ్, ఇంతియాజ్, రఫి, జిలాన్, జలీల్, షేక్ సాదిక్, రోషన్, అఫ్సర్, నజీర్, అబ్బాస్, ముస్తాక్, రఫి, ఇమ్రాన్ శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

డోర్నిపాడు: మండల కేంద్రం డోర్నిపాడు,బుర్రాడ్డిపల్లెకు చెందిన 30 కుటుంబాలు టీడీపీని వీడి మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి విజయ డెయిరీ చైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డోర్నిపాడుకు చెందిన గురుగ్గారి నాగేష్,నాగేంద్ర,చెలుం గారి చిన్నవెంకటసుబ్బయ్య,గురుగ్గారి ఈశ్వర్,తోట శివయ్య,ఆవులపల్లె పుల్లయ్య,నాయినగారి రాఘవ,ఆవులపల్లె శీను,అలాగే బుర్రాడ్డిపల్లెకు చెందిన చిన్నోడు,బాల పెద్దయ్య,మౌలాలి,ఎర్రన్న,శ్రీను పార్టీలో చేరారు. సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు,సచివాలయ కన్వీనర్ శ్రీపతిప్రసాద్ పాల్గొన్నారు.



ఎస్వీ జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన డోర్నిపాడు టీడీపీ నాయకులు



చెప్పుల షాపు అసోసియేషన్ సభ్యులతో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి

బొమ్మలసత్రం: నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డికి మద్దతుగా పట్టణంలోని చెప్పుల షాపు అసోసియేషన్ నాయకులు మద్దతు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు డాక్టర్ రాకేషరెడ్డి ఆధ్వర్యంలో మంగళశారం శిల్పా మోహన్‌రెడ్డిని కలిసి మద్దతు ప్రకటించారు.

గిరిజన మహిళను మంత్రిగా చేసిన ఘనత వైఎస్ జగన్‌దే



ఎంపీ పోచాను అభినందిస్తున్న గుండా సురేంద్ర

బొమ్మలసత్రం: రాష్ట్రంలో గిరిజన మహిళను మంత్రిగా చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఏపీ ట్రైబల్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గుండా సురేంద్ర అన్నారు. స్థానిక ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోసం తాము పర్యటిస్తున్నామని తెలిపారు. నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి తండ్రి బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్‌ఎండీ ఫరూక్ పత్రికా ప్రకటనలకు తప్ప పాలనకు పనికిరారన్నారు. రైతు భాందవుడుగా పిలుచుకునే ఎంపీ పోచాను విమర్శించే స్థాయి వారికి ఉందా అని ప్రశ్నించారు. టీడీపీ పాలనలో గిరిజనులకు రూ. 5,275 కోట్లు కేటాయిస్తే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.19,475 కోట్లు కేటాయించారన్నారు. గిరిజనులు నివసించే పాడేరులో వైఎస్ జగన్ మెడికల్ కళాశాల నిర్మించి పేదల ఆరోగ్యంపై తనకున్న ప్రేమను నిరూపించుకున్నారన్నారు. 2019 లాగానే ఈఎన్నికల్లో జగనన్న ప్రభంజనం సృష్టించబోతున్నారని చెప్పారు. పార్టీ ఎస్టీ సెల్ కార్యదర్శి శ్రీనివాసనాయక్, ఎస్‌టీఎఫ్ రాష్ట్ర నాయకులు ఈశ్వర్, జిల్లా కార్యదర్శి సుంకన్న, జోనల్ ఇన్‌చార్జ్ శంకర్‌నాయక్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ విక్రమ్‌నాయక్, లాయర్ రాముడు పాల్గొన్నారు.

నాడు వసతుల లేమి.. నేడు ప్రగతి పథం

- పులిమద్దిలో అభివృద్ధి పరుగులు
- ఐదేళ్ల క్రితం సమస్యలతో సతమతం
- నాలుగున్నరేళ్లలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు
- సంతోషంగా గ్రామస్తులు

లో ఓల్టేజీ.. అంతర్గత రోడ్లు లేక.. వీధుల్లోనే మురుగు నీటి ప్రవాహం..మంచినీటి కోసం అవస్థలు.. శిథిలమైన విద్యుత్ స్తంభాలు..సౌకర్యాలు లేని బడులు.. ఐదేళ్ల క్రితం వరకు నంద్యాల మండలంలోని పులిమద్ది గ్రామంలో సమస్యలు విలయతాండవం చేసేవి. అయినా గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఎట్టకేలకు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నాలుగున్నరేళ్లలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టింది. ఇక రూ.8కోట్లు సంక్షేమ పథకాల కింద గ్రామస్తుల ఖాతాల్లో జమ చేసింది. దీంతో జనం సంతోషంగా ఉన్నారు.

నంద్యాల(అర్బన్): పులిమద్ది గ్రామంలో సమస్యలు తిష్టవేసుకున్నాయని, పరిష్కరించాలని ప్రజలు కోరినా ఫలితం లేకపోయింది. అరకొరగా అందే పథకాలకు సైతం నాయకుల ఆశీస్సులు తప్పనిసరి. విద్యుత్ లోఓల్టేజీ సమస్యతో ప్రజలు, రైతులు ఇబ్బందులుపడేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగా గ్రామ గ్రామ రూపురేఖలు మారిపోయాయి. ప్రజలు ఎదుర్కొంటున్న అనే సమస్యలకు పరిష్కారం చూపింది. 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామంలో 416 గృహాలు, 1,753 మంది ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం 610 గృహాలు, 2,090 మంది ఓటర్లు ఉన్నారు. నాలుగున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామస్తులకు రూ.8 కోట్లు సంక్షేమ పథకాల కింద అందజేసింది. రూ.2.50 కోట్లు నాన్‌డీబీటీ ద్వారా లబ్ధి చేకూరింది. గ్రామంలో..రూ.30 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. రూ.10 లక్షలతో జల్‌జీవన్ నిధుల కింద ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చారు. నాడు–నేడులో భాగంగా రూ.42 లక్షలతో పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం నిర్మించారు. రూ.20 లక్షలతో ఆర్‌బీకే నిర్మాణ దశలో ఉంది. ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు గ్రామ సచివాలయంలోనే అందుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



గ్రామంలో ఏర్పాటైన సచివాలయం




నిర్మాణ దశలోనున్న ఆర్‌బీకే



గ్రామంలో వేసిన సీసీ రోడ్డు

సేవలన్నీ ఊరిలోనే అందుతున్నాయి



ప్రతీ నెలా ఒకటో తేదీ ఉదయాన్నే వలంటీర్ ఇంటికి వచ్చి పింఛన్ డబ్బులు అందజేసేవారు. మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పనిలేకుండా ప్రభుత్వ సేవలన్నీ గ్రామ సచివాలయంలోనే అందుతున్నాయి. సచివాలయ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామంలో సమస్యలను పరిష్కారిస్తున్నారు. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటివద్దకే వైద్యసేవలు అందుతున్నాయి. –భక్తవత్సలరెడ్డి

గ్రామ రూపురేఖలు మారాయి



మా గ్రామం ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూపురేఖలు మారిపోయాయి. సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, వీధుల్లో సీసీ రోడ్లు, ఇంటింటికీ కుళాయితో పాటు అన్ని రకాల వసతులు కల్పించారు. నాలుగేళ్లలో ఇన్ని పనులు చేస్తారని మేం అనుకోలేదు. గ్రామస్తుల సమస్యలు దాదాపుగా పరిష్కారమయ్యాయి. – సరస్వతి

ప్రచారం..



చాగలమర్రి చింతల చెరువు రస్తాలో ప్రచారం చేస్తున్న సిద్ధార్థరెడ్డి, అవంతికారెడ్డి

చాగలమర్రి: అవాస్తవాలను ప్రచారం చేయడంలో చంద్రబాబునాయుడు సిద్ధహస్తుడైతే.. ఆయన శిష్యురాలు అఖిలప్రియ ఆయనను మించిపోయిందని, వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్ధార్థరెడ్డి, అవంతికారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక చింతల చెరువు రస్తా, తెలుగుగంగ కాలనీ, ఎరుకలపేటలో షేక్ బాబులాల్, పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ప్రణీత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ముల్లా ఖాదర్‌బాషా, ఎంపీపీ వీరభద్రుడు, చక్రం మహమ్మద్ షబ్బీర్‌తో కలిసి ఎన్నికల ప్రచా రం చేశారు. తాను కబ్జా చేసిన భూముల గురించి జనం చర్చికుంటున్నారని, పక్కదోవ పట్టించేందుకు ల్యాండ్ టైటిలింగ్‌పై దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. అన్ని వర్గాలకు మేలు చేసిన జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని, ఇందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ముల్లా రఫీ, షేక్ మహమ్మద్ సోహెల్, ఎంపీటీసీలు ఫయాజ్, పత్తి నారాయణ, ఇబ్రహీం, వి.షరీఫ్, మన్సూర్, ముల్లా బురాందీన్, మాబుసున్న, అబ్దుల్లా, ముల్లా జాబీర్, షఫీ, గేట్ల మాబు, పెయింటర్ బషీర్, మనోహర్‌రెడ్డి, గణేష్ రెడ్డి, పగిడాల బాబు, రమణారెడ్డి పాల్గొన్నారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఆకుమల్ల రహీం

నంద్యాల(అర్బన్): అమలు సాధ్యం కాని హామీలతో జనాన్ని మోసం చేస్తున్న చంద్రబాబును నమ్మొద్దని చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు ఆకుమల్ల రహీం విమర్శించారు. నంద్యాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని ఎన్‌టీఆర్ కాంప్లెక్స్, బాలాజీ కాంప్లెక్స్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శివరామిరెడ్డి, భీష్మా, ఆరీఫ్, మదార్‌వలి, వాసు, సంజీవరావు, చంద్రపాల్, రసూల్, మహేష్ ఆచారి, నాగరాముడు, మధు, సుబ్బయ్య పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ : హామీలను నెరవేర్చి విశ్వసనీయతకు ఆదర్శంగా నిలిచిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మనమంతా మళ్లీ మద్దతుగా నిలిచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు భూమా కిశోర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని సుద్దమల్ల, ఇంజేడు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని, ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ర్పంచ్ రామమద్దిలేటి రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గజ్జెలకృష్ణారెడ్డి, కిశోర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, చలపతిరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ఆవుల రాఘవేంద్రా రెడ్డి పాల్గొన్నారు.



సుద్దమల్లలో ఓటు అభ్యర్థిస్తున్న భూమా కిశోర్‌రెడ్డి



చందలూరులో ప్రచారం చేస్తున్న సారికారెడ్డి

రుద్రవరం: ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మి చల్లని గాలిని ఇచ్చే ఫ్యానును మరవద్దని ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గంగుల బిజేంద్రారెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గంగుల సారికారెడ్డి ఓ టర్లను అభ్యర్థించారు.మండల పరిధిలోని చందలూరులో మంగళవారం ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రమణారెడ్డి ఉన్నారు.



ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న కోటేష్ మాదిగ

నంద్యాల(అర్బన్): వలంటీర్ వ్యవస్థ కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని ఏపీ ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోటేష్ మాదిగ కోరారు. వైఎస్సార్‌సీపీ నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ మంగళవారం మండలంలోని పుసులూరు, పోలూరు, నూనెపల్లె, పీవీనగర్‌లోఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అమావాస్య పూజలు

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని టెక్కెలో వెలసిన నాగులకుంట ఆలయంలో అభయాంజనేయస్వామికి అమావాస్య సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేకం, గంధాభిషేకం, సింధూరాభిషేకం చేసి పట్టువస్త్రాలతో అలంకరించారు. అనంతరం తమలపాకులు, 108 వడలను మాలగా చేసి అలంకరించి సామూహిక సహస్రనామ పూజలు చేపట్టారు.